ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక - 8లో..

ఘనంగా పోచమ్మ బోనాలు - 8లో..



అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం

- ఇప్పటికే మినీ అంగన్‌వాడీ సెంటర్ల ఉన్నతీకరణ
- 65 ఏళ్లు నిండిన వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్
- ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక
- జిల్లాలో ఖాళీ కానున్న 122 పోస్టులు
- మొత్తం 587 అంగన్‌వాడీ కేంద్రాలు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై ప్రభుత్వం దృష్టి సారించింది. రిటైర్‌మెంట్‌తోపాటు ఇతర బెనిఫిట్స్ కల్పించాలనే డిమాండ్‌తో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎంతో కాలంగా ఆందోళనలు చేస్తున్నారు. తాజాగా ప్రభుత్వం 65 ఏళ్లు నిండిన వారికి రిటైర్‌మెంట్ అవకాశం కల్పించే విషయంపై దృష్టి సారించింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగ విరమణ ప్రక్రియ ముందుకు వచ్చినా లోక్‌సభ ఎన్నికల కోడ్‌తో వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ముగియడంతోనే మరోసారి అంగన్‌వాడీల ప్రక్షాళన మొదలైంది.

● అంగన్‌వాడీ టీచర్లపై చిన్నచూపే

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చాలీచాలనీ గౌరవ వేతనం తీసుకుంటున్నారు. ఏళ్ల తరబడి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్నారు. చిన్న భత్యంతో పెద్ద బాధ్యతలను నిర్వహిస్తున్న వీరికి తాజాగా రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్‌పై కూడా ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్‌లో అంగన్‌వాడీ టీచర్లకు రూ .లక్ష, ఆయాలకు రూ.50 వేలు చెల్లిస్తామని ప్రకటించారు. ఇదీ చాలా చిన్న మొత్తమని సంఘాలు భావిస్తున్నాయి. అంగన్‌వాడీ టీచర్లకు రూ.5 లక్షలు, ఆయాలకు రూ.3 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు కనీస వేతనం రూ. 26 వేలు, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, గ్రాట్యూటీ, హెల్త్ కార్డులు, వేసవిలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా సెలవులు, పక్కా భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలనే డిమాండ్‌లు ఉన్నాయి.

● 40 వేల మంది లబ్ధిదారులు

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉండగా 587 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా 40 వేల మందికిపైగా లబ్ధిదారులకు పౌష్టికాహారం, ఇతర సేవలు అందిస్తున్నారు. జిల్లాలో పోషకాహార లోపం తొలగించే దిశగా ఎదిగే పిల్లలు మహిళలకు ఆరోగ్య లక్ష్మీ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం భోజనంతోపాటు కోడిగుడ్లు, పాలు అందిస్తున్నారు. చిన్నారులకు ప్రీ స్కూల్ విద్యను బోధిస్తున్నారు. జిల్లాలో పోషణ్ ట్రాకర్ ద్వారా 17,138 మంది పిల్లలకు బాలామృతం, టేక్ హోం రేషన్ ద్వారా 16 కోడిగుడ్లు అందిస్తున్నారు. దీంతో పాటు 4133 మంది గర్భిణులు, 2644 మంది బాలింతలు, 3 నుంచి 6 సంవత్సరాలు 15,195 మందికి ఒక పూట సంపూర్ణ భోజనం, ప్రతీ రోజు కోడి గుడ్డు, పాలు, పప్పు, కూరగాయలు, స్నాక్స్ అందించడంలో కీలకంగా పని చేస్తున్నారు.

● అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు ప్రాజెక్టుల పరిధిలో 587 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నా అద్దె భవనాల్లో అనేక ఇబ్బందుల మధ్య నిర్వహణ కొనసాగుతోంది. 587 కేంద్రాల్లో 257 కేంద్రాలకు సొంత భవనాలు ఉండగా 158 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 172 కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లోని గదుల్లో నిర్వహిస్తున్నారు. సిరిసిల్ల ప్రాజెక్ట్ పరిధిలో 362 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 135 సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాల గదుల్లో 121 కేంద్రాలు ఉండగా 106 కేంద్రాల్లో అద్దె భవనాల్లో ఉన్నాయి. వేములవాడ ప్రాజెక్ట్ పరిధిలో 225 కేంద్రాలు ఉండగా సొంత భవనాల్లో 122 కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాల గదుల్లో 51 కేంద్రాలు, అద్దె భవనాల్లో 52 కేంద్రాలు ఉన్నాయి. సొంత భవనాల్లోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సొంత భవనాల నిర్మాణాలు కొన్ని చోట్ల మొదలైనా వివిధ కారణాలతో పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలపై దృష్టి పెట్టడంతో ఉన్నతీకరణకు అవకాశం లభిస్తుందని భావిస్తున్నారు.

● జిల్లాలో 122 మంది ఉద్యోగ విరమణ

దశాబ్దాల కాలంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో వయోభారంతో పనిచేస్తున్న టీచర్లు, ఆయాల్లో 65 సంవత్సరాలు దాటిన వారికి ఉద్యోగ విర మణ అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జిల్లాల వారీగా వివరాలను సేకరించింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 122 మంది ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వానికి అందించిన నివేదిక ప్రకారం సిరిసిల్ల ప్రాజెక్ట్ పరిధిలో 89 మంది ఉద్యోగ విరమణ పొందనున్నారు. వీరిలో టీచర్లు 25 మంది, హెల్పర్లు 64 మంది ఉన్నారు. వేములవాడ ప్రాజెక్ట్ పరిధిలో 33 మంది ఉద్యోగ విరమణ పొందనున్నారు. వీరిలో ఇద్దరు టీచర్లు, 31 మంది హెల్పర్లు ఉన్నారు. ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేసి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయనున్నారు. ఇప్పటికే మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్ వాడీ కేంద్రాలుగా మార్చారు. 65 ఏళ్ల పైబడిన వారిని లెక్కించడంలో ఆయాలకు విద్యార్హత లేకపోవడంతో కొంత మేరకు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది.

బెస్ట్ అవైలెబుల్ స్కూల్ ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక



లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తున్న అదనపు కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, జూన్ 15: బెస్ట్ అవైలెబుల్ స్కూల్‌లో 2024-25 విద్యాసంవత్సరానికి 1వ తరగతిలో ప్రవేశాల కోసం శనివారం కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి మొత్తం 138 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 46 మందిని, ఒకటో తరగతి వెయిటింగ్‌లో 15 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్, చిన్నబోనాల ప్రిన్సిపాల్ జ్యాక్విలిన్, ఎస్సీ సహాయక సంక్షేమాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- మండల వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి

ముస్తాబాద్, జూన్ 15 : నులిపురుగుల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యతని ముస్తాబాద్ మండల వైద్యాధికారి బత్తుల గీతాంజలి అన్నారు. ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సంబంధిత ఉద్యోగులతో నూలిపురుగుల నివారణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి మాట్లాడుతూ నూలి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్తహీనతతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వీటిని నివారిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వలంటీర్‌లు మండలంలోని ప్రతీ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నులి పురుగుల నివారణ మాత్రలు వేస్తారన్నారు. గర్భిణులకు, రెండు సంవత్సరాల లోపు పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి తప్ప రెండు సంవత్సారాల పైబడిన ప్రతీ ఒక్కరికి మాత్రల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతోపాటు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో శ్రీనివాస్, హెచ్‌ఈవో యాదగిరి, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనలో అనురాగ్ జయంతి ప్రత్యేక ముద్ర

- విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- మూడేళ్ల పాలనలో వినూత్న ప్రయోగాలు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కరీంనగర్‌కు బదిలీ

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మూడేళ్ల పరిపాలనలో ప్రత్యేక ముద్రను వేశారు. విద్య, వైద్యరంగాల్లో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ అమలు చేసి ప్రశంసలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని శనివారం కరీంనగర్ జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్‌గా అనురాగ్ జయంతి సిరిసిల్ల వేదికగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రుల్లో మిషన్ 80 శాతం కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగే విధంగా చూశారు. ఆసుపత్రుల్లో మాతృ సేవా కార్యక్రమాన్ని చేపట్టి ఆసుపత్రులకు వచ్చే రోగులకు సేవలు అందించే విధంగా 12 మంది ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ పేరిట కొత్త కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చిరు ధాన్యాలతో పోషకాహారాన్ని అందించారు. ఎల్లారెడ్డిపేటలో రాష్ట్రంలోనే తొలి వృద్ధుల ఆశ్రమాన్ని ప్రారంభించడానికి దోహదపడ్డారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫిజియోథెరపీ సేవలను ప్రవేశపెట్టారు. జిల్లాలోని పార్కుల అభివృద్ధి, వేములవాడ మూల వాగు బండ్ పార్కు, వేములవాడలోని జం క్షన్ల అభివృద్ధి, వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేశారు. సిరిసిల్లలో విద్యార్థులకు కంప్యూటర్ ఛాంప్స్ పేరుతో కంప్యూటర్ శిక్షణ అందించారు. మానసిక సమస్యలతో బాధపడే వారికి ఆశాకిరణం పేరుతో పైలట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారు. మూడు సంవత్సరాలుగా జిల్లా కార్యక్రమాల్లో అనురాగ్ జయంతి తనదైన ముద్ర వేశారు.



చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి(ఫైల్)

జిల్లా కలెక్టర్‌గా సందీప్‌కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సందీప్‌కుమార్ ఝాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సందీప్‌కుమార్ ఝా సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నా రు. గతంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేశారు.

ఎస్పీ అఖిల్ మహాజన్‌కు రెడ్ క్రాస్ అవార్డు

సిరిసిల్ల, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): రెడ్ క్రాస్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్‌కు రాష్ట్ర స్థాయి అవార్డును అందించింది. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రులు, అధికా రుల సమక్షంలో ఇండియన్ రెడ్ క్రాస్ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆధ్వర్యంలో 676 యూనిట్ల రక్తాన్ని అందించి రాష్ట్రంలో ప్రథమంగా నిలిచిన అఖిల్‌మహాజన్‌కు అవార్డు, ప్రశంసపత్రాన్ని ప్రకటించారు. శనివారం ఎస్పీకి జిల్లా రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు ప్రయాకర్‌రావు వేణు, జిల్లా కోశాధికారి బుడిమె శివప్రసాద్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సంగీతం శ్రీనివాస్, ఇరుకుల్ల భాస్కర్ అవార్డును అందజేశారు.



మెమెంటోను అందిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి: ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, జూన్ 15: వేములవాడ నియోజకవర్గంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించినట్లు చెప్పారు. మిగతా సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆయా శాఖల అధికారులకు పంపించానని, పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, వకులభరణం శ్రీనివాస్, జిల్లా నాయకుడు చింతపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, బొజ్జ భారతి, కాశ శ్రీనివాస్ ఉన్నారు.

● వేములవాడ పట్టణంలో గాయత్రి బ్యాంకు ఖాతాదారుడు ప్రమాదవశాత్తు మరణించగా బాధిత కుటుంబానికి రూ.లక్ష విలువ చేసే ప్రమాదబీమా చెక్కును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బ్యాంకు అధికారులు అందించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఇల్లంతకుంట, జూన్ 15: మండలంలోని ఆదర్శ పాఠశాలలో టీజీటీ సోషల్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మధూకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గంటల ప్రాతిపదికన బోధించడానికి బీఈడీతో బీఏ, బీకాం చేసిన అర్హులైన అభ్యర్థులు ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

బోరు మోటార్లు ప్రారంభం

తంగళ్లపల్లి, జూన్ 15: తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో, గోపాలరావుపల్లిలో యాదవ సంక్షేమ సంఘం వద్ద ఏర్పాటు చేసిన బోరు మోటార్లను జడ్పీటీసీ పూర్మాణి మంజుల లింగారెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, మీరాల శ్రీనివాస్ యాదవ్, పెద్దూరు తిరుపతి, లింగాల భూపతి, ఎగుర్ల ప్రశాంత్, హరికరెడ్డి, అభినయ్, ఆరేపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో మహిళ ఆత్మహత్య

సుల్తానాబాద్, జూన్ 15: సుల్తానాబద్ మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన సీపతి అంజలి(36) అనే మహిళ శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మియాపూర్ గ్రామానికి చెందిన అంజలికి కాట్నపల్లికి చెందిన శ్రీనివాస్‌తో 18 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. భార్యభర్తల మధ్య తలెత్తిన విభేదాల కారణంగా కొన్నేళ్ల నుంచి అంజలి మియాపూర్‌లో ఉంటోంది. శనివారం ఉదయం ఉపాధి పనికి వెళ్లి ఇంటికి వచ్చిన అంజలి కొంత సేపటికి పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు మొదట పెద్దపల్లి అసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. కరీంనగర్‌లో డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించినట్లు మృతురాలి సోదరుడు సతీష్ తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు కుమారుడు ఉన్నారు. అంజలి ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో
వాహనాల తనిఖీలు

తిమ్మాపూర్, జూన్ 15: రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వి ద్యా సంస్థల వాహనాలతో పాటు ఇతర వాహనాల తనిఖీ కొనసాగాయి. శనివారం నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 8 వాహనాలను సీజ్ చేసినట్లు డీటీసీ పురుషోత్తం తెలిపారు. ఇందులో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుస్తున్న విద్యా సంస్థల బస్సులు 3, టాక్స్ లేకుండా నడుస్తున్న వాహ నాలు 4, ట్యాక్స్ చెల్లించని ట్రాక్టర్ ట్రాలీని సీజ్ చేసి జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తరలించినట్లు డీటీసీ తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎంవీఐలు జె ప్రమీల, బి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో పెరిగిన భక్తుల రద్దీ



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

- కిటకిటలాడిన నరసింహుడి ఆలయం

ధర్మపురి, జూన్ 15: ధర్మపురి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ విపరీతరంగా పెరిగింది. దీంతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అనుబం ధ ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. క్షేత్ర నలుమూలల నుం చి ఉదయం వరకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి నుంచి భక్తులు నేరుగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ ఆలయాలకు చేరుకుని స్వామి ద ర్శనం చేసుకున్నారు. భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగో లు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కళ్యాణం పూజలు చేయించారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరించారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పం డితులు ముత్యాలశర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభి షేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ జాతర

మెట్‌పల్లి రూరల్, జూన్ 15: మండలంలోని బండలింగాపూర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలను ముదిరాజ్‌ల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం గ్రామంలో అమ్మవారిని పూర్వ వీధుల గుండా నిర్వహకులు డప్పుచప్పుళ్ల మధ్య ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆల యంలో అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు, హారతి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భం గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంద ర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. నిర్వాహకులు శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కు రిసి పాడి పంటలు పండి గ్రామస్థులు సంతోషంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగిటి రాజేందర్, రెండ్ల రమేష్, శ్రీనివాస్, జెట్టి లక్ష్మణ్, నరేష్‌రెడ్డి, దొంతుల శ్రీకాంత్, జంగిడి శ్రీధర్, పల్లికొండ వినోద్, పాల్గొన్నారు.



పెద్దమ్మతల్లికి పూజలు చేస్తున్న గ్రామస్థులు

'మైనార్టీ గురుకులాల్లో అక్రమ అడ్మిషన్లను రద్దు చేయాలి'

కరీంనగర్ టౌన్, జూన్ 15: మైనార్టీ గురుకులాల్లో జరుగుతున్న అక్రమ అడ్మిషన్లను రద్దు చేసేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులు జోక్యం చేసుకోవాలని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. 75శాతం ముస్లిం మైనార్టీలతో భర్తీ చేయాల్సిన సీట్లలో నాన్ మైనార్టీలతో భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ అడ్మిషన్ల వ్యవహారంలో వేలాది రూపా యల చేతులు మారుతున్నాయన్నారు. కరీంనగర్ జిల్లాలోని మైనార్టీ గురుకులా ల్లోనే అక్రమాలు ఎక్కువగా చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. చొప్పదండి నియోజకవర్గానికి చెందిన ఓ పార్టీ నేత ఫోన్‌తో 12 అడ్మిషన్లు ఎలా పొందారో, ఇప్పటికప్పుడు 120 మంది మైనార్టీలు కాని వారిని తీసుకోవాలని టెమ్రీస్ హెడ్ ఆఫీస్ నుంచి ఆదేశాలు ఏ విధంగా జారీ చేశారో ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. మైనార్టీయేతర విద్యార్థులకు అక్రమ అడ్మిషన్లు ఇచ్చి మైనార్టీ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్రలను చూస్తూ ఊరుకోబోమని అహ్మద్‌హుస్సేన్ హెచ్చరించారు. ఈవ్యవహారాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరొద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు.

కొండగట్టులో భక్తుల సందడి



ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి

మల్యాల, జూన్ 15: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయంలో భక్తులు అభిషేకాలు, వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

తాగునీటి కోసం గిరిజనుల కష్టాలు

వీర్నపల్లి, జూన్ 15: వీర్నపల్లి మండల పరిధిలో ని రాశిగుట్ట తండా గిరిజ నులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నా రు. అధికారులు ఏర్పాటు చేసిన ట్యాంకర్ల నీరు సరి పోవడం లేదని గిరిజనులు వాపోతున్నారు. తండా గిరి జనులకు సరిపడా తాగు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారు లను వేడుకుంటున్నారు.



ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న గిరిజనులు

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్




పోగొట్టుకున్న నగదును అందజేస్తున్న ఆటో డ్రైవర్

జగిత్యాల టౌన్, జూన్ 15: రహదారిపై దొరికిన నగదును పోగొట్టుకున్న వ్యక్తికి అందించి ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీ చాటుకున్నాడు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో లెల్లెల బాలకృష్ణ అనే వ్యక్తి బైక్‌పై వెళుతూ తన జేబులోంచి రూ. 21,100 నగదును పోగొట్టుకున్నాడు. అదే సమయంలో అటుగా ఆటో నడుపుతూ వస్తున్న ఆటో డ్రైవర్ గడ్డం శ్రీనివాస్ రోడ్డుపై పడిఉన్న నగదును గమ నించి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాజమౌళికి అందజేశాడు. పోగొట్టుకున్న వ్యక్తి బాలకృష్ణగా గుర్తించి నగదును ఆటో డ్రైవర్ చేతుల మీదుగా అ ందజేశారు. తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్‌ను పోలీసులు అభినందించారు.

అప్పుడు 9.8...ఇప్పుడు 10 జీపీఏ

- రీ వెరిఫికేషన్‌తో సవరించిన బోర్డు- ఖని విద్యార్థిని శరణ్యకు 10జీపీఏ


BOARD OF SECONDARY EDUCATION : TELANGANA STATE
S.S.C. PUBLIC EXAMINATIONS
Memorandum of Subject Wise Performance for Passed Candidates
TS-AA 135999
ROLL NUMBER 2407105280 MEDIUM ENGLISH DIST. PEDDAPALLI
CANDIDATE'S NAME CHAKILAM SHARANYA
FATHER'S NAME CHAKILAM SURESH
MOTHER'S NAME CHAKILAM SHARADA
SCHOOL NAME 16170 - SRISIDDHARTHA GDN SCL M COLONY GKHANI
DATE OF BIRTH 18-05-2009 ONE EIGHT MAY TWO ZERO ZERO EIGHT

CURRICULAR SUBJECT	GRADE FA	GRADE SA	OVERALL GRADE	GRADE POINT	CO-CURRICULAR AREA	GRADE	GRADE POINT
FIRST LANGUAGE TELUGU	A1	A2	A1	10	VALUE EDUCATION & LIFE SKILLS	A+	5
SECOND LANGUAGE HINDI	A1	A2	A1	10	ART & CULTURAL EDUCATION	A+	5
THIRD LANGUAGE-ENGLISH	A1	A2	A1	10	WORK & COMPUTER EDUCATION	A+	5
MATHEMATICS	A1	A2	A1	10	PHYSICAL & HEALTH EDUCATION	A+	5
SCIENCE	A1	A1	A1	10			
SOCIAL STUDIES	A1	A1	A1	10			

బోర్డు సవరించి విడుదల చేసిన శరణ్య మార్కుల మెమో

(ఇన్‌సెట్‌లో శరణ్య)

కోల్‌సిటీటౌన్, జూన్15: ఎస్సెస్సీ బోర్డు తప్పిదంతో ఓ ప్రతిభ కలిగిన విద్యార్థిని 10జీపీఏకు దూరం కావాల్సి వచ్చింది.. తొలుత 9.8 జీపీఏగా బోర్డు ప్రకటించగా విద్యార్థి ప్రతిభపై ఉన్న నమ్మకంతో యాజమాన్యం రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోగా మార్కుల్లో తప్పిదం జరిగిందని బోర్డు సరివరించి సరిదిద్దుకుంది.. శనివారం 10జీపీఏ ఉత్తర్వును జారీ చేసింది.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సిద్ధార్థ హైస్కూల్‌కు చెందిన పదవతరగతి విద్యార్థిని చకిలం శరణ్యకు రీ వెరిఫికేషన్‌లో 10జీపీఏ సాధించింది. ఈ మేరకు ఎస్సెస్సీ బోర్డు శనివారం సవరించిన మార్కులను విడుదల చేసింది. ఫలితాల్లో 9.8 జీపీఏగా బోర్డు ప్రకటించడంతో పాఠశాల యాజ మాన్యం అనుమానంతో విద్యార్థి ప్రతిభపై ఉన్న నమ్మకంతో బోర్డుకు రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చే సింది. విద్యార్థినికి సైన్స్ మినహా అన్ని సబ్జెక్టుల్లో 10 పాయింట్స్ వచ్చాయి. కాగా రీ వెరిఫికేషన్‌తో 74 మార్కులకు గాను 70గా ముద్రించింది 9.8గా ప్రకటించింది. కాగా ఎస్సెస్సీ బోర్డు జరిగిన తప్పిదాన్ని సవరించి 74గా ప్రకటిస్తూ 10 జీపీఏగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.విజయానంద్ తెలిపారు.

వర్షాలు కురువాలని గ్రామదేవతలకు జలాభిషేకం



వెల్లుల్లలోని హనుమాన్‌కు నీటితో అభిషేకం చేస్తున్న మహిళలు

మెట్‌పల్లి రూరల్, జూన్ 15: మండలంలోని వెల్లుల్ల గ్రామం లోని మహిళలు సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో విలసిల్లాలని కోరుతూ శనివారం గ్రామ దేవతలకు జలాభి షేకం చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలు నీళ్ల బిందెలతో గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగింప ుగా వెళ్లి పోచమ్మ, మైసమ్మ, శివాల యం, లక్ష్మీనర్సింహ, హనుమాన్ ఆల యాల్లోని ఉత్సవ మూర్తులకు నీటితో అభిషేకం చేసి ప్ర త్యేక పూజలు జరి పారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామస్థు లందరూ ఆయురా రోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుళ్లను కోరుకుంటూ జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యు లు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 15: హకీంపేట ప్రాంతీయ క్రీడా పాఠశాల, కరీంనగర్, ఆదిలాబాద్ పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా యువజన క్రీడా అధికారి బి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మూడో తరగతి పాసై నాల్గవ తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపిక విధానం మూడు స్థాయిల్లో జరుగుతుందని పేర్కొన్నారు. మొదట మండల స్థాయిలో ఏడు అంశాలలో పోటీలను నిర్వహి స్తారన్నారు. ఇందులో అర్హత సాధించిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొం టారన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి వారు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రంలోని మూడు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారన్నారు. మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు, జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 27వ తేదీన ఉదయం 8గంటల నుంచి డాక్టర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్‌లో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 01.09.2015 నుంచి 31.08.2016 మధ్య జన్మించిన వారై ఉం డాలన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తెలిపారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

- వరంగల్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ చైర్‌పర్సన్ కేఎన్ గుట్ట

హుజూరాబాద్, జూన్ 15: విద్యుత్ వినియోగదారుల సమస్యలను విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని వరంగల్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ చైర్‌పర్సన్ కేఎన్ గుట్ట అన్నారు. హుజూరాబాద్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మీటర్ల లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, హైటల్జేజీ, క్యాటగిరి మార్పిడి, విద్యుత్ సరఫరాలో అంతరాయం, కొత్త సర్వీసులు ఇవ్వడంలో జాప్యం చేయ కూడదన్నారు. విద్యుత్ వినియోగదారుల కోసమే పరిష్కా ర వేదిక నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం పలువురు విద్యుత్ వినియోగదారులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పరిశీలించి పరిష్కరించానలి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చరణ్‌దాస్, నరేందర్, డీఈ లక్ష్మారెడ్డి, ఏఈలు వీరాచారి, శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి చేనేత కార్మికుడి ఆత్మహత్య



వెంకటేశం(ఫైల్)

కరీంనగర్ క్రైం, జూన్ 15: పనులు లేకపోవటంతో ఆర్థిక ఇబ్బ ందులతో చేనేత కార్మికుడు బొల్లబత్తిని వెంకటేశం(54) శనివారం రైలు కిందపడి కొత్తపల్లి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన వెంకటేశం శనివారం వేకువజామున కొత్తపల్లి రైల్వేట్రాక్‌పై వెళ్తున్న గూడ్స్ రైల్ కింద పడ్డాడు. వెంకటేశం రాజన్న సిరిసిల్లలో పవర్‌లూమ్ కార్మికుడిగా పనిచేస్తుండేవాడు. అక్కడే పనిచేసుకుంటూ వారానికి ఒకసారి ఇంటికివచ్చి తిరిగి వెళ్లేవాడు. 6 నెలల నుంచి అక్కడ పనిలేనందున కొత్తపల్లిలోనే ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్నాడు. పిల్లల చదువుల కోసం 2 లక్షల అప్పు చేశాడు. పనిలేక మనస్తాపంతో ఉన్న వెంకటేశం తాను సిరిసిల్లకు వెళ్ళి పని వెతుక్కుంటానని కుటుంబ సభ్యులకు చెప్పి శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. శనివారం ఉదయం కొత్తపల్లి రైల్వేట్రాక్‌పై వెంకటేశం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. వెంకటేశంకు కూతురు, కొడుకు, భార్య ఉన్నారు. కూతురుకు పెళ్ళిచేయలేక, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది వెంకటేశం ఆత్మహత్య చేసుకు న్నాడని మృతుడి భార్య ఇందిర రామగుండం రైల్వే పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి పంచనామా నిర్వహించిన రామగుండం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిడ్జికి పొంచి ఉన్న ముప్పు

- తాత్కాలిక రోడ్డు కోసం వేసిన ఇసుకను తొలగించని అధికారులు

- వరద వస్తే కూలి పోయే ప్రమాదం

గంగాధర, జూన్ 15: అధికారుల నిర్లక్ష్యంతో బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంది. గత ఏడాది దసరా పండుగ సందర్భంగా బతుకమ్మలు వేయడా నికి ఈ బ్రిడ్జి నుంచి కిందకు వెళ్లేందుకు తాత్కాలికంగా ఇసుక వేసి రోడ్డు వేశారు. అనంతరం దాన్ని తొలగించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసి భారీగా వరదనీరు చేరితే ఇబ్బందులు తలెత్తనున్నాయి. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో బ్రిడ్జి గంగాధర, పెగడపెల్లి మండలాలకు వారధిగా ఉంటుంది. నిత్యం ఈ రహదారిపై నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. గతేడాది ఎగువన కురిసిన వర్షాలకు రిజర్వాయర్ మత్తడి నుంచి భారీగా వరద రావడంతో బ్రిడ్జి కొట్టుకు పోయింది. దీంతో వారం రోజుల పాటు రాకపోకలు నిలిచి పోయాయి. శిథిలావస్థలో ఉన్న ఈ బ్రిడ్జికు అధికారులు మరమ్మతులు చేయించాలని, తా త్కాలికంగా వేసిన ఇసుకను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



తాత్కాలిక రోడ్డు కోసం వేసిన ఇసుక

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

రామడుగు, జూన్ 15: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రా మానికి చెందిన కత్తెరపాక కనుకయ్య (45) అనే రైతు చి కిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ సురేందర్ తెలి పిన వివరాల ప్రకారం.. దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన కనుకయ్య ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్య వసాయం చేస్తున్నాడు. గత సంవత్సరం కురిసిరన అకా ల వర్షానికి పంట నష్టం వాటిల్లింది. పెట్టుబడులు సైతం రాలేదు. అంతకు ముందు ఉన్న అప్పు వడ్డీతో కలిసి సుమారు 8లక్షల రూపాయలు వరకు పెరిగి పోయింది. అప్పుఎలా చెల్లించాలనే మనస్తాపంతో గత నెల 30న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికి త్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. కనుకయ్య భార్య మణెమ్మ ఫిర్యాదు మే రకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాపారుల నిరసన

హుజూరాబాద్, జూన్ 15: హుజూరాబాద్ పట్టణంలోని బీసీ హాస్టల్ ఎదుట మున్సిపాలిటీ నిర్మించిన షెటర్లకు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని పలువురు వ్యాపారులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం డబ్బాలు వేసుకొని ఉపాధి పొందుతున్నామని చెప్పారు. అప్పటి మున్సిపల్ ఛైర్మన్ షెటర్ల నిర్మాణం చేపడుతా మని డబ్బులు తీసుకొని సగంలోనే వదిలేశారని వాపోయారు. మిగితా షెటర్ల నిర్మాణం పనులను తామే సొంత డబ్బులతో నిర్మించుకున్నామన్నారు. గత పదిరోజు లుగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఒక్కో షెటర్‌కు రూ. 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయం మున్సిపల్ కమిషనర్‌కు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. డబ్బులు ఇవ్వకుంటే పాలకవర్గం వేరే వ్యక్తులకు షెటర్లను అప్పగిస్తామని తరుచూ బెదిరిస్తున్నా రన్నారు. రోజు కూలీ చేసుకునే తమను డబ్బుల కోసం పాలకవర్గ సభ్యులు బెదిరించడం సరికాదన్నారు. మున్సిపల్ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, ప్రదీప్, అంకూస్, రఘుచారి, రమేష్, రవీందర్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

తాటిపల్లిలో రెండిళ్లలో దొంగతనం

మల్యాల, జూన్ 15: మండలంలోని తాటిపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి రెండు ఇళ్లల్లో దొంగతనం జరిగింది. సిరిమల్ల రాజ్యలక్ష్మి ఇంటికి తాళం వేసి శుక్రవారం కుటుం బసభ్యులతో కలిసి తన తల్లిగారి ఇళ్లు ముత్యంపేటకు వెళ్లింది. అయితే శనివారం ఇళ్లు తాళాలు తీసి ఉండడంతో స్థానికులు సమాచారం అందించారు. రాజ్యలక్ష్మి, కుటుంబ సభ్యులు వచ్చి చూసే వరకు తాళాలు పగులగొట్టి ఉండగా ఇంట్లో బీరువాలోని మూడున్నర తులాల బంగా రు వస్తువులతో పాటు రూ. ఏడు వేలు ఎత్తుకెళ్లారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన దాసరి లక్ష్మినారాయణ ఇంట్లో కూడా చోరి జరిగింది. ఇంట్లో అద్దెకుంటున్న పిల్లి తిరుపతి గదితో పాటు లక్ష్మినారాయణ ఇంట్లోనూ తాళం పగులగొట్టి బీరువాలోని తులం బంగా రు ఆభరణాలు, 11 తులాల వెండి వస్తువులతో పాటు రూ.70వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్‌రహీం తెలిపారు.

ఆలయంలో హుండీ చోరీ

తిమ్మాపూర్, జూన్ 15: నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ ఆది పెరుమాండ్లు హనుమాన్ ఆలయం హుండీని దుండగులు చోరీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ తోట మధు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని శ్రీ ఆది పెరుమాండ్లు హను మాన్ ఆలయములో ఈ నెల 13వ ఆల యానికి వచ్చిన సందర్భంలో హుండీ కనిపించకపో వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బైక్‌పై నుంచి పడి ఒకరి మృతి

మేడిపల్లి, జూన్ 15: ద్విచక్ర వాహనం పై నుంచి పడి సట్ల రాజేందర్(40) అనేవ్యక్తి మృతి చెందాడు. వల్లపల్లి గ్రామానికి చెందిన రాజేందర్ భార్య జల, పిల్లలతో తన పుట్టింటికి పోరుమల్ల వెళ్లింది. శుక్రవారం అర్ధరాత్రి రాజేందర్ భార్యకు ఫోన్ చేసి తాను పోరుమల్ల గ్రామా నికి వస్తున్నానని చెప్పాడు. భార్య రాత్రి ప్రయాణం వద్దని శనివారం ఉదయం రావాలని చెప్పింది. భార్య మాట వినకుండా రాజేందర్ బైక్‌పై పోరుమల్లకు వెళు తుండగా కట్లకుంట గ్రామం శివారులో మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో రాజేం దర్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం ఉదయం అటుగా వెళ్లిన వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందిచారు. భార్య జల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

ముగ్గురు నిందితుల అరెస్ట్

వెల్గటూర్, జూన్ 15: కప్పారావుపేటలో జరిగిన దాడి సంఘటనలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైన ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా శనివారం వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. కప్పారావుపేటకు చెందిన గాజుల లచ్చయ్య, గాజుల రాకేష్‌లపై గత నెల 4న బీరు సీసాలతో దాడి చేసిన సంఘటనలో ముం జంపల్లికి చెందిన బైరం తరుణ్, బైరం కరుణ్ పనుగంటి మధుకర్ పరారీలో ఉన్నారు. శనివారం ముగ్గురు నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసి ధర్మపురి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు. మెజిస్ట్రేట్ ముగ్గురికి 14 రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

అధ్వానంగా రహదారి



అధ్వానంగా ఉన్న స్కూల్‌కు వెళ్లే దారి

- వెయ్యి మంది విద్యార్థుల కష్టాలు పట్టని పాలకులు

- వానాకాలం వచ్చిందంటే మోకాలిలోతు నీటిలో నడవాల్సిందే

కథలాపూర్, జూన్ 15: కస్తూర్బాగాంధీ, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లాలంటే ఉన్నది ఒకే ఒక దారి. వానాకాలం వచ్చిందంటే చదువుకునేందుకు వెళ్లాలంటే విద్యార్థులకు చుక్కలు కనిపి స్తున్నాయి. ఉధృతంగా వచ్చే వరద నీరు చూసి విద్యార్థులు భయ పడి పాఠశాలకు రోజుల తరబడి గైర్హాజరవుతున్నారు. దీంతో చదువులో వెనకబడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఈ రోడ్డును బాగు చేస్తామని చెప్పడమే గానీ ఏ నాయకుడు కూడా నిధులు కేటాయిం చడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

● **విద్యార్థుల అవస్థలు..**

ఈ రోడ్డు వెంట వెళ్తేనే తప్ప పాఠశాలకు చేరుకోని పరిస్థితి నెలకొనడంతో వరదను సైతం లెక్క చేయడం లేదు. వరుసగా వర్షాలు కురిస్తే పైభాగం నుంచి భారీ వరద వచ్చి పాఠశాలల్లో చేరుతుంది.



మోకాలి లోతు నీటిలో స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులు (ఫైల్)

దారి వెంట మోకాలి లోతు వరద నీటిలో నడుచుకుంటూ కిలోమీటర్ దూరం వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఎన్నో సార్లు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఈ విపత్కర పరిస్థితిని చూసినప్పటికీ స్పందించకపో వడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. మోడల్ స్కూల్‌లో 500 మంది, జూనియర్ కళాశాలలో 250, కస్తూర్బాగాంధీ పాఠశాలలో 250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతీరోజు వెయ్యి మంది వివిధ ప్రాంతా ల నుంచి వచ్చే విద్యార్థులు ఈ దారి వెంటే నడుస్తున్న నేపథ్యంలో రోడ్డును బాగు పరచడంలో శ్రద్ధ కనబరచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉపాధ్యా యులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పరీక్షల సమయంలో వరదలోనే నడిచి విధిలేని పరిస్థితుల్లో పరీక్షలకు హాజరు కావాల్సి వస్తోందని వాపోతున్నారు. మండల సర్వసభ్య సమావేశాల్లో కూడా ఈ సమస్యపై చర్చ జరిగినప్పటికీ ఇంజినీర్లు సర్వేలు చేయడంలో అలక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది.

రోడ్డును బాగు చేయాలి..



విద్యార్థులు ఏటా వర్షాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. వానలు కురిసిన సందర్భాల్లో రోజుల తరబడి పాఠశాలకు రాని పరిసి ్తి ఉంది. కళాశాల, పాఠశాల ఆవ రణలో నీరు నిలిచి ఉండడంతో తరగ తుల నిర్వాహణకు ఆటంకం ఏర్పడు తోంది. రోడ్డు వెంట సిమెంట్‌తో కాలువ నిర్మించి మధ్యలో కల్వర్టులు నిర్మిస్తే సమస్య పరిష్కారం కావ డానికి అవకాశం ఉంది.

- రాయికంటి శేఖర్, కథలాపూర్

ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

కోనరావుపేట, జూన్ 15 : కోనరావుపేటలో శనివారం వ్యవసాయ అధికారి వెంకట రామమ్మ ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రయించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతుకు కొనుగోలు చేసిన తర్వాత రసీదులను తప్పకుండా అందజేయాలని అన్నారు. రైతులు కూడా వారు పొందిన రసీదును పంట కాలం అయిపోయే వరకు భద్రపరచుకోవాలని అన్నారు. ఏవో వెంట ఏఈఓ నరేష్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు కాంగ్రెస్ అండ

ముస్తాబాద్, జూన్ 15 : కార్యకర్తలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఆ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా శనివారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ కార్యకర్త కరికె నాంపెల్లి మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ కార్యకర్తలు విరాళాలు పోగు చేసి బాధిత కుటుంబానికి అందించిన వారిని అభినందించారు. పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, కాంగ్రెస్ యూత్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు రంజాని నరేశ్, తాళ్ల విజయ్‌రెడ్డి, ఏదూనూరి భాను, చిట్నేని అంజనేయరావు, మాజీ ఎంఎంసీ చైర్మన్ చిట్నేని అంజనేయరావు, ఉచ్చిడి బాల్‌రెడ్డి, మిరుదొడ్డి భాను, గోవర్ధన్‌నాయక్, బండారి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన బీజేపీ నాయకులు

చందుర్తి, జూన్ 15 : కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, వేములవాడ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మార్త సత్తయ్య శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు.

జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని కేటాయించాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: పదోన్నతుల జాబితాలో ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆయన స్వగృహంలో వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయ పోస్టును ఖాళీ చూపడంతో విద్యార్థులు నష్టపోతారన్నారు. స్పందించిన ఆది శ్రీనివాస్ డీఈవో రమేశ్‌కుమార్‌తో మాట్లాడారు. ఉపాధ్యాయుడి నియమించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాయకులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, గోగూరి శ్రీనివాస్‌రెడ్డి, మచ్చ రాజిరెడ్డి ఉన్నారు.

జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

చందుర్తి, జూన్ 15 : చందుర్తి మండల కేంద్రంలో జడ్పీటీసీ నాగం కుమార్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపూరి బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు అవారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని చిన్నారుల కప్పతల్లి ఆట

కోనరావుపేట, జూన్ 15 : కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో శనివారం చిన్నారులు వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడారు. ఓ కప్పను కావడికి కట్టి నీళ్ల పోస్తూ గ్రామంలో తిరిగారు. వర్షాలు కురవాలని వరుణుడిని కొలుస్తూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

కోనరావుపేట, జూన్ 15 : కోనరావుపేట మండలం ధర్మారం, నిజామాబాద్, మల్కపేట, పల్లిమక్తలోని చిన్నారులకు సామూహిక అక్షర అభ్యాసాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ కనకమ్మ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి గల్ఫ్ కార్మికుడి మృతదేహం

బోయినపల్లి, జూన్ 15: బోయినిపల్లి మండలం బూరుగుపల్లికి చెందిన గల్ఫ్ కార్మికుడు గంగిపల్లి తిరుపతి పది రోజుల క్రితం దుబాయ్‌లోని సోనార్ క్యాంపులో ప్రమాదవశాత్తు మరణించాడు. శనివారం దుబాయ్ నుంచి బూరుగుపల్లికి మృతదేహాన్ని తీసుకొచ్చారు. తిరుపతి అంతిమయాత్రలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పొలంలో రైతుకు పాముకాటు

కోనరావుపేట, జూన్ 15 : కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మంత్రి శంకర్ అనే రైతును శనివారం పాము కాటు వేసింది. గమనించిన తోటి రైతులు సిరిసిల్ల ఆసుపత్రి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతున్నాడు. శంకర్ తన పొలంలో పని చేస్తుండగా నాగుపాము కాటు వేసినట్టు తెలిపారు.

బోరు మోటారు మంజూరు చేయాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తమ సంఘం భవానికి బోరు మోటారు మంజూరు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ మనమయ సంఘం సభ్యులు శనివారం జడ్పీటీసీ లక్ష్మణ్‌రావుకు వినతి పత్రం అందించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు నిధులను కేటాయించేలని కోరారు. స్పందించిన జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం నాయకులు స్వామి, దేవేందర్, బ్రహ్మాచారి, అశోక్, రామాచారి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: వినియోగదారులు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నామని సెస్ డైరెక్టర్ కృష్ణహరి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానిక రైతులు,సెస్ సిబ్బందితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణహరి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న కరెంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ప్రభాకర్ రెడ్డి

కోనరావుపేట, జూన్ 15 : కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది. అధ్యక్షుడిగా నాయిని ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కదిరే ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి అలిపిరి అంజిరెడ్డి, సలహాదారులు అలిపిరి ఆనందరెడ్డి, క్యాషియర్ కదిరే దుర్గారెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు నాయిని ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.



మొర్రాయిపల్లెలో బోనాలతో వెళ్తున్న మహిళలు

ఘనంగా పోచమ్మ బోనాలు

ముస్తాబాద్, జూన్ 15: మండలంలోని మొర్రాయిపల్లెలో శనివారం అన్నీ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు తీశారు. బైండ్లవారి ఆటలు, శివసత్తుల పూనకాల మధ్య ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. ఊరంతా చల్లంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ సడిమెల సుజాత, కుదుకుల మల్లేశం పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని పెద్దలింగాపూర్‌లో శనివారం ఘనంగా పోచమ్మ బోణాలు నిర్వహించారు. రెడ్డి, శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మహిళలు డప్పుచప్పుల్ల మధ్య బోనాలు ఎత్తుకొని పోచమ్మ, కట్ట మైసమ్మ, దుర్గమ్మ ఆలయాలకు చేరుకొని నైవేద్యం సమర్పించారు. రెడ్డిసంఘం అధ్యక్షుడు కేతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కరివెద కర్ణాకర్‌రెడ్డి, మాతిరెడ్డి కిషన్‌రెడ్డి, కేతిరెడ్డి నవీన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, రమణారెడ్డిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆలయం చుట్టూ ప్రదక్షణ చేస్తున్న మహిళలు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఇల్లంతకుంట, జూన్ 15: ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులను ప్రభుత్వం కల్పించిందని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని కందికట్కూర్, ఇల్లంతకుంట, జవారిపేటలో శనివారం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'అమ్మఆదర్శ' కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేపట్టినట్లు చెప్పారు. పదోతరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల పారితోషికం ఇవ్వనున్నట్లు ఇల్లంతకుంట ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్ పేర్కొన్నారు. జవారిపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూసిన ప్రధానోపాధ్యాయుడు అరుకుటి మల్లేశంను పలువురు అభినందించారు. కందికట్కూర్ గ్రామంలో సావనపెల్లి రాకేష్ విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్యయాదవ్, దొమ్మాటి కిషోర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ప్రేమలత, మాజీ సర్పంచ్ ముత్యం అమర్, నాయకులు బాలరాజు, వినోద, రమాదేవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం



వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ముస్తాబాద్, జూన్ 15 : మండలంలోని సేవాలాల్ తండాలో సేవాలాల్ ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. హోమం, బోనాలు తీశారు. మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ సర్పంచ్ మంగ్యానాయక్, డాక్టర్ చందు, డాక్టర్ అరుణ, పెద్ద మున్నా, నర్సింలు, శ్రీనివాస్, నాగరాజు, రాంసింగ్ పాల్గొన్నారు.

శ్రీశ్రీకి ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, జూన్ 15: సిరిసిల్ల పట్టణంలో జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో శనివారం మహాకవి శ్రీశ్రీ వర్ధంతి నిర్వహించారు. పట్టణంలో సాహితీ సమితి జిల్లా అధ్యక్షుడు జనపాల శంకరయ్య అధ్యక్షతన శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్, సహాయ అధ్యక్షుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

వీర్నపల్లి, జూన్ 15 : వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023 నుంచి 2024 వరకు 17 గ్రామపంచాయతీలలో జరిగిన రూ.5 కోట్ల 72 లక్షల ఉపాధి పనులపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన వివరాలను అధికారులు వెల్లడించారు. గ్రామ పంచాయతీల వారీగా ఉపాధి హామీ డీఆర్పీలు వెల్లడించిన వివరాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, విజిలెన్స్ అధికారి రామారావు నమోదు చేసుకున్నారు. పలుచోట్ల ఎక్కువ మొక్కలు నాటినట్లు రికార్డుల్లో చూపగా క్షేత్రస్థాయిలో తక్కువ మొక్కలు ఉన్నట్లు గుర్తించారు. మస్టర్‌లలో, రికార్డులలో వివరాలు సరిగా నమోదు చేయకపోవడం, గుర్తించిన తప్పులను ప్రజా వేదికలో అంబుడ్స్‌మెన్ రాకేష్, సామాజిక తనిఖీ అధికారి రమేష్ అధికారులకు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా చేసిన పనులపై రూ.23,396 డబ్బులు రికవరీ చేయాలని, సంబంధిత సిబ్బందికి జరిమానా జారీ చేయాలని డీఆర్డీవో శేషాద్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాలోతు భూల, ఎంపీడీవో సత్తయ్య పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్, ఏపీవో శ్రీహరి, ఇంచార్జ్ డిఎల్‌పిఓ నరేష్, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ అరుణ్, ఆయా గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



వివరాలను పరిశీలిస్తున్న డీఆర్డీవో శేషాద్రి

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, జూన్ 15: ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల పట్టణం ఆర్ఎంపీ భవనం ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కుడిక్యాల రవికుమార్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులను నిలిపివేయాలని సీఎం ఆదేశించడంతోపాటు ఆర్ఎంపీలకు గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాసి రాజమల్లు, జిల్లా గౌరవ అధ్యక్షుడు మాసం భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అలువాల ఈశ్వర్, కోశాధికారి జడల అశోక్, ఉపాధ్యక్షుడు తవుటు శ్రీకాంత్, సిరిసిల్ల దేవదాస్, తిప్పవరపు ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మందాడి రాజలింగం, జిల్లా అధికార ప్రతినిధి బోగ వేంకటేశ్వర్లు, సభ్యులు మంచికట్ల సుదర్శన్, మీస రాములు, సకినాల సురేందర్, మేర్గు సత్యనారాయణ, దేవులపల్లి రాజమల్లులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి

సిరిసిల్ల కలెక్టరేట్, జూన్ 15 : సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో శనివారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పట్టణంలోని శాంతినగర్‌లోని సర్వేనంబర్ 1581లో రెండుఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమి ఉందని దానిని కొంత మంది కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వెంటనే సర్వే చేయించి ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా నాయకుడు సోమనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో క్రికెట్ టోర్నీ

గంభీరావుపేట, జూన్ 15: గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌లో శనివారం గ్రామస్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించారు. వారియర్ గ్రూప్ విజేతగా, సూపర్ కింగ్ రన్నరప్‌గా నిలిచాయి. విజేత జట్టుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి రూ.5 వేలు, రన్నరప్ జట్టుకు సెస్ డైరెక్టర్ నారాయణరావు రూ.3వేలు ప్రకటించగా అందజేశారు. బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కమ్మరి రాజారాం, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు ఎర్ర రామాంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర కిషన్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు బొల్లి మహేష్‌యాదవ్, యూత్ నాయకులు దినేష్, అక్షయ్, కమ్మరీ శశాంక్, వెంకటేష్, నరేష్, సతీష్ ఉన్నారు.

రక్తదాత రాజిరెడ్డికి సన్మానం

సిరిసిల్ల టౌన్, జూన్ 15:ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం కామారెడ్డి ఆరెకే డిగ్రీ అండ్, పీజీ కళాశాలలో 26 సార్లు రక్తదానం చేసిన సిరిసిల్ల పట్టణానికి చెందిన టీఎస్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డిని సన్మానించారు. కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ మంజూరు

తంగళ్లపల్లి, జూన్ 15: తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ముద్రకోల తిరుపతి కుమార్తె ముద్రకోల కావ్య అనారోగ్యంతో నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు గడ్డం మధుకర్, చుక్క శేఖర్ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఎల్‌వోసీ చెక్కును బాధిత కుటుంబానికి అందజేసినట్లు మధుకర్ తెలిపారు.

రుణాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం మల్లేశం

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: మహిళలకు ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఏపీఎం మల్లేశం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సెర్ప్- కావేరి మండల సమాఖ్య కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల వీవోఏలతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను గ్రామైక్య సంఘాల మహిళా ప్రతినిధులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. స్వయం సహాయక, గ్రామ సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, పుస్తక నిర్వహణను కొనసాగించాలన్నారు. ఆర్థిక పురోగతి సాధించడానికి పాటుపడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల్లో కీలక పాత్ర పోషించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సీసీలు మంగ్యానాయక్, రమణ, పద్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ బాబు, వీవోఏలు పాల్గొన్నారు.

ఆలయ కార్యవర్గం ఎన్నిక

చందుర్తి, జూన్ 15 : చందుర్తి మండల కేంద్రంలోని నవరత్నాల దుర్గామాత ఆలయ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా లింగాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఉలిసే ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా దారం రామచంద్రం, కోశాధికారిగా మోతే బాబు, పొంచెట్టి తిరుపతి, సతీష్, సలహాదారులుగా సిరికొండ తిరుపతి, వెంకటి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పులి సత్యం, నర్సయ్య, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల దాడులు

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: ఎల్లారెడ్డిపేట మండలంలో కొనసాగుతున్న ఇసుక రవాణాపై పోలీసులు దృష్టి సారించారు. అనుమతి లేకుండా తరలిస్తున్న వాహనాలపై దాడులు నిర్వహించారు. మండలంలోని నారాయణపూర్, వెంకటాపూర్, సింగారం, బండలింగంపల్లి, అగ్రహారం, రాగట్లపల్లి, పదిర తదితర గ్రామాల శివారులోని మానేరు వాగు నుంచి అనుమతుల పేరిట అక్రమంగా సాగుతున్న ఇసుక రవాణాపై ఈ నెల 14న 'మానేరు వాగులో ఆగని ఇసుక దందా' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఎస్ఐ రమాకాంత్ ఆధ్వర్యంలోని పోలీసులు శనివారం స్పందించారు. ఆయా గ్రామాల శివారులోని మానేరు వాగు నుంచి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లపై నిఘాను తీవ్రతరం చేశారు. నారాయణపూర్ గ్రామ శివారులోని మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి నారాయణపూర్ గ్రామానికి చెందిన వాహనం యజమాని, డ్రైవర్ శివరాత్రి శేఖర్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గుండారం, బొప్పాపూర్, గొల్లపల్లి, నారాయణపూర్, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఎస్జీటీ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. పండితులు, పీఎస్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పించకపోవడంతో నష్టపోతున్నామని పేర్కొన్నారు. ఇన్నేళ్లు లేని నిబంధనలు ఇప్పుడే ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు. ప్రభుత్వం పదోన్నతుల ఉత్తర్వులలో సవరణలు చేసి అర్హత ఉన్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.

విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

ఇల్లంతకుంట, జూన్ 15: విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడిచినా ఇంతవరకు విద్యాశాఖకు మంత్రి లేరని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమైనా పట్టించుకునే వారు కరువయ్యారని విమర్శించారు. ఎక్సైజ్‌శాఖకు మంత్రిని కేటాయించి, విద్యాశాఖను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి విద్యారంగంపై ఉన్న శ్రద్ధ అర్థమవుతోందని పేర్కొన్నారు.

పారదర్శకతకు ప్రతీకగా మున్సిపల్‌ను నిలబెట్టాలి

- సాగు చేసే రైతులకే పెట్టుబడి సహాయం
- ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ కూడా దక్కలేదు
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల టౌన్, జూన్ 15: పారదర్శకతకు ప్రతీకగా మున్సిపల్‌ను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందనే విషయాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు పలికారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం ఎమ్మెల్సీ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అదుపు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని పేర్కొన్నారు. జగిత్యాలలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల విషయంలో ఎవరి మీద ఆరోపణలు చేయలేదని, తనకు నాలుగో వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు వస్తేనే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకవెళ్లానని వివరించారు. గుమ్మడి కాయ దొంగ ఎవరూ అంటే భుజాలు తడుముకున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పందించ డం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. అక్రమ నిర్మాణాల విషయంలో చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. జగిత్యాలలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఎమ్మెల్యేగా ఎలాంటి విచారణ చేపట్టారో సమాధానం చెప్పాలన్నారు. నాలుగు సంవత్సరాల్లో జగిత్యాల మున్సిపల్‌లో ఏ విధంగా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారో ప్రజలకు తెలుసునన్నారు. జగిత్యాలలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు నిర్మిస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్ర పోతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమని ఓడితే ప్రజా సమస్యలపై పోరాడే హక్కే లేదన్నట్లుగా సంజయ్‌కుమార్ మాటలు అర్థమవుతున్నాయన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయిందని ఎమ్మెల్యే స్వగ్రామం అంతర్గాంలో సైతం మూడో స్థానంలో నిలిచిందని ఎద్దేవా చేశారు. సాగు చేయని గుట్టలు, పుట్టలకు పెట్టుబడి సహాయం ఇచ్చేది లేదని సర్కారు సొమ్ము అంటే అంత అలుసేమి కాదన్నారు. నిజమైన సాగుచేసే రైతులకే పెట్టుబడి సహాయం అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించడంతోనే పంజాబ్ ప్రజలు ఇచ్చిన తీర్పుతో ప్రధాని మోదీకి ఇకనైనా కనువిప్పు కలుగాలన్నారు. సమావేశంలో పీసీసీ కార్యదర్శి బండ శంకర్, పీసీసీ సభ్యుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపెల్లి దుర్గయ్య, జగిత్యాల క్లబ్ సెక్రటరీ పుప్పాల అశోక్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, రూరల్ ఎంపీపీ మంగళారపు మహేష్, నాయకులు అడువాల లక్ష్మణ్, వల్లెపు మొగిలి, కమాల్, శేఖర్, రాజేందర్ తదితరులు ఉన్నారు.